తెలుగు


PROJECT WORK

Name :- K. Menaka


1st year (B.Sc)

IInd sem (C.B.Z)

Batch: 2021-24



# అనిసెట్టి సుబ్బారావు గారు



## -: అనిసెట్టి సుబ్బారావు :-

Menaka.K.
II sem C.B.Z

**పరిచయం (లేదా) వివరాలు**

జననం :- అక్టోబరు 23, 1922

మరణం :- 1979

వృత్తి :- తెలుగు సినిమా రచయిత, ప్రగతిశీల కవి, నాటక కర్త.

ప్రసిద్ధి :- స్వాతంత్ర్య సమరయోధుడు

అనిసెట్టి సుబ్బారావు (1922-1979) స్వాతంత్ర్య ప్రయత్నంలో ఉన్న సమరయోధుడు, తెలుగు సినిమా రచయిత ప్రగతిశీల కవి, నాటక కర్త ॥మొ॥.

నాటకరంగ ప్రస్థానం :- 1942 లో నరసరావుపేటలో నవ్య కళాపరిషత్‌ను స్థాపించాడు. ఈయన రచనలో అగ్నివీణ (1949) బిచ్చగాళ్ల పదాలు ముఖ్యమైనవి. ఈయన నాటకల్లో రక్తాక్షరాలు (1943), అనిసెట్టి నాటికలు (1945), గాలిమేడలు (1949 డిసెంబరు),

శాంతి (1951), మా ఊరు (1954) చెప్పుకోదగినవి. సుబ్బారావు కొన్నాళ్ళు ప్రజాశక్తి, అభ్యుదయ పత్రికలకు సంపాదకునిగా పనిచేశాడు. 1942 లో, 1944 లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకెళ్ళాడు. కమ్యూనిజం వైపు ఆకర్షితుడై తన నాటకాల ద్వారా ఆ సిద్ధాంతాలను ప్రచారం చేశారు.

## సినీరంగ ప్రస్థానం :-

1955లో రచయితగా తెలుగు సినీరంగంలో అడుగుపెట్టాడు. సుబ్బారావు, మహాకవి శ్రీశ్రీకి బాగా సన్నిహితుడు. సుబ్బారావు మరణించిన తర్వాత మద్రాసులోని సంతాప సభలో శ్రీశ్రీ నాకు అనిశెట్టి, ఆరుద్ర అ-ఆ లాంటివారు అ-పోయింది. ఆ- మిగిలింది. అని చెప్పి క్లుప్తంగా తమ అనుబంధాన్ని తెలిపి ముగించారు.

అనిసెట్టి సుబ్బారావు పుట్టింది ఆగర్భ శ్రీమంతుల ఇంట్లోనే గాని అతడు తన చుట్టూ వున్న ఆగర్భ దరిద్రుల ఆర్తనాదాలనే విన్నాడు. తండ్రి కోటి లింగం కోటికి పడగెత్తగల శ్రీమంతులు. నరసరావుపేటలోనూ, చిలకలూరిపేటలోనూ ఆయిల్ మిల్లులు, 20 లారీలు ఉండేవి. తండ్రికి మిల్లులోని పనివాళ్ళు ఒకసారి సమ్మె చేస్తే అనిసెట్టి ఆ కార్మికులు పక్షమే వహించి తండ్రికి కోపం తెప్పించాడు. 1941 నాటికి గుంటూరు హిందూ కళాశాలలో బి.ఎ పట్టా పుచ్చుకొన్న అనిసెట్టిని అతని తండ్రి లా "చదువడానికి మద్రాసు పంపించాడు.


## సినిమాలు :-

- *) ప్రేయురాలు (1952)
- *) నిరుపేదలు (1954)
- *) పరివర్తన (1954)
- *) కనకతార (1956)
- *) భలే బావ (1957)
- *) పతివ్రత (1960)
- *) పవిత్ర ప్రేమ (1962)
- *) గుడిగంటలు (1964)
- *) భీమ ప్రతిజ్ఞ (1965)
- *) కాలచక్రం (1967)
- *) సంధ్య (1967)
- *) భార్య →(1968)
- *) రాజ్యకాంక్ష (1969)

— The END —

K. Rani
1st year [illegible]
S. Bhavani (IInd sem)
H.T:- 2220030049050
Year:- Bsc 20[illegible]

# కందుకూరి వీరేశలింగం పంతులు



Kandukuri Veeresalingam

జననం :- ఏప్రిల్ 16 1848 రాజమండ్రి

మరణం :- మే 27, 1919

ప్రసిద్ధి :- సంఘసంస్కర్త, రచయిత

సాధించిన విజయాలు :- రావు బహదూర్

తండ్రి :- సుబ్బారాయుడు

తల్లి :- పున్నమ్మ

Subhodaya

# కందుకూరి వీరేశలింగం (1848 ఏప్రిల్ 16 - 1919 మే 27)

ః- గొప్ప సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి. సాహిత్య వ్యాసంగంలోను కృషి చేసిన కందుకూరి బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు. వీరేశలింగం స్త్రీ విద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు, పుస్తకాలు, పలక బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కొన్నాళ్ళకు పెళ్ళాడిన భర్తలు చనిపోయి, వితంతువులై ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయడమే కాకుండా ఎన్నో కష్టాలకోర్చి ఆచరణలో పెట్టాడు. వీరు మంచి యువ సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది.

# గద్దరు ప్రముఖ విప్లవకవి

K. Rani
1st year (2nd sem)
H.T 21[illegible]003049027





## కవి పరిచయం:-

పుట్టిన తేది :- 1949 (వయస్సు 73 సం||లు)

పుట్టిన స్థలం :- తూప్రాన్

పార్టీ :- తెలంగాణ ప్రజా ఫ్రంట్

విద్య :- ఉస్మానియా విశ్వవిద్యాలయం

అవార్డులు :- నంది పురస్కారం - ఉత్తమ నేపథ్య గాయకుడు


పరిచయం:- ప్రజా గాయకుడు గద్దర్ గా ప్రజలకి సుపరిచితుడైన గుమ్మడి విఠల్ రావు ప్రముఖ కవి. ప్రజా గద్దర్ గానవీరుడు నిప్పులాంటి స్వరం తో జనంలో ప్రతిధ్వనించిన పాటకు పర్యాయపదంగా నిలిచిన వాగ్గేయకారుడు. విప్లవకారుడు. గద్దరు విఠల్ రావు ప్రముఖ కవి గాయకుడు తెలంగాణకి చెందిన ఉద్యమకారుడు. ఆయన పాట ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణకి ఉద్యమాన్ని ఎన్నో పాటలు పాడారు. గద్దర్ అనిపించింది తెలంగాణకి చెందిన

ఇతర విషయాలు:- ఆయన రాసిన పాటల్లో ప్రముఖ తెలంగాణ ఉద్యమ గీతం పాటు బతుకుల పోరాట పాటలకి తెలంగాణలోని ప్రతి ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది ఈ పాట. ఆయన రాసిన "నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా" అనే పాటకు ఉత్తమ గీతంగా నంది అవార్డు వచ్చింది. ఆయన అవార్డును తిరస్కరించారు.
ఇటీవల ఆయన మరోసారి ఉద్యమ తెలంగాణ సినిమాలో తెరపైన కనిపించారు.
మాభూమి సినిమాలో నాయక పాత్ర పోషించారు ... నటించారు. 1984 లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1985 లో కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారు.
ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇది ఆయన పేరుగా స్థిరపడింది.

Name :- K. Prameela
Group :- 1st. B.H.C
Hall-ticket NO :- 2122003106023

Page No.

# తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రి



జననం :- సెప్టెంబర్ 12, 1892. తోట గ్రామం, గుంటూరు జిల్లా

మరణం :- 1972

ప్రసిద్ధి :- ప్రసిద్ధ సాహితీవేత్త, నాటక రచయిత

బంధువులు :- తల్లావఝ్ఝుల పతంజలిశాస్త్రి (మనుమడు)

తల్లిదండ్రులు :- లక్ష్మీదేవి కృష్ణశాస్త్రి ల పుత్రుడు.

Subhodaya

**జీవిత విశేషాలు :-**

వీరు 1892, సెప్టెంబర్ 12న కృష్ణశాస్త్రి, లక్ష్మీకాంతమ్మ దంపతులకు గుంటూరు జిల్లా, కాజ గ్రామంలో జన్మించారు. ఈతడు గురుపాత్రుడి, చిత్రలేఖనం, నటన, టెన్నిస్ వీరికి అభిమాన విషయములు. వీరు హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ, సంస్కృతం, పాళీ భాషలలో నిష్ణాతులు. దేశ స్వాతంత్ర్య సమయంలో రెండు పర్యాయములు కారాగార శిక్ష అనుభవించారు.

**రచనలు :-**

కావ్యావళి (రెండు భాగములు), వ్యాసయోగీశ్వర (ఉపకావ్యము), రాజయోగమంత్ర, నాస్తిక భార్య, జీవనసంధ్య, రమాసుందరి, కొండవీడు, ప్రభావాస్త్రం మొదలైనవి.

**మరణం :-** 1972 లో మరణించారు.

**బిరుదములు :-** విద్యావాచస్పతి, మహోపాధ్యాయ, కవిసార్వభౌమ, సాహిత్యాచార్య, సాహిత్యసామ్రాట్, కవిరాజు.

**మూలాలు :-**


⇒ నాటక సమాజ దర్పణం తెలుగు నాటక రంగ డా. కందిమళ్ళ సాంబశివరావు ఆంధ్రప్రదేశ్, గుంటూరు ప్రచురణ, 23 జనవరి 2017, పుట 14.

⇒ "గుంటూరు జిల్లా రచయితల మహాసభల ప్రత్యేక సంచిక, సంపాదకులు నాగభైరవ కోటేశ్వరరావు - జూన్ 1971 - పుట 118."

Subhodaya

# తెలుగు ప్రాజెక్ట్ వర్క్

పేరు : R. దీపిక    Batch : Semister II
తరగతి : 1st Bsc [B.H.C]
కవి : రాయప్రోలు సుబ్బారావు
Hall ticket No : 2122003106044




ఈ కవి పేరు రాయప్రోలు సుబ్బారావు. పుట్టిన స్థలం "గార్లపాడు", పుట్టిన తేది "17 మార్చి 1892". ఈయన మరణం "1984 జూన్ 30"న మరణించారు. నవ్య సాహిత్య పితామహుడు రాయప్రోలు సుబ్బారావు. ఈయన నివాసం హైదరాబాదు. రాయప్రోలు సుబ్బారావు తెలుగులో భావ కవిత్వానికి ఆద్యుడు. ఈయన 1913 లో వ్రాసిన "తృణకంకణము"తో తెలుగు కవిత్వములో నూతన శకము ప్రారంభమైనదని అంటారు.

ఇందులో ఈయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించారు.
ఈయన గ్రంథాలు "కవితాంజలి, స్నేహలతాదేవి, స్వప్న కుమారము, తృణకంకణము, జడకుచ్చులు, మధుకలశము, రమ్యాలోకము, తెలుగు తోట, ఆంధ్రావళి, లలిత, వనమాల, మధురయాత్ర, మాధురీ-దర్శనము - ఇత్యాదులు."

రచనా రంగం - "కవి, అనువాదకుడు రచయిత"

కళాకారుని ఊహలు. భావాలు, వ్యక్తినిష్ఠతకు ప్రాధాన్యమిచ్చే కళారూపం భావుకత. 18 వ శతాబ్దంలో జర్మని, ఫ్రాన్సు దేశాలలో వికసించిన ఈ కళాప్రక్రియ చిత్రకారులనూ, రచయితలను, శిల్పులనూ, కవులను గాఢంగా ప్రభావితం చేసింది. పాశ్చాత్యదేశాలలో విజృంభించిన ఈ భావుకతను రాయప్రోలు తెలుగులో విరచిమాన్నారు. సంస్కృత రచనల పై అతిగా ఆధారపడిన తెలుగు కవిత్వాన్ని స్వతంత్ర రచనల వైపు మళ్లించారు.

ఈయన 1931 లో వ్రాసిన తృణకంకణముతో తెలుగు కవిత్వంలో నూతన శకము ప్రారంభమైనది అంటారు. ఇందులో ఈయన అమలిన శృంగార తత్వాన్ని ఆవిష్కరించాడు. "ప్రేమ, పెళ్లి" [illegible] యువతీయువకులు స్నేహితులుగా జీవితకాలానికి నిర్ణయించుకున్న ఇతివృత్తముతో ఖండకావ్య ప్రక్రియను అంకురార్పణ చేశాడు. అయితే రాయప్రోలు గ్రుడ్డి అనుకరణ కాదు. తెలుగు, సంస్కృత భాషా పటిమను ఆయన విడువలేదు. మన సమాజానికి అనుగుణంగా భావుకతను అద్ది తెలుగు కవితకు క్రొత్త సొగసులు అద్దాడు. రాయప్రోలు గొప్ప "జాతీయవాది." తెలుగు జాతి అభిమాని. ఆయన దేశభక్తి గేయాలు ఎంతో ఉత్తేజకరంగా ఉంటాయి.

వ్యక్తిగతంగా మాత్రం కవిత్వంలో చూపిన దేశభక్తికి ఫక్తు వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి రాయప్రోలు. రాయప్రోలు సుబ్బారావు గారు ఆయన గ్రంథాలు కవితాంజలి. స్నేహలతాదేవి.

# Govt. Degree college, TEKKali

## Department of Telugu

2021 – 22

## Student Seminar

**TOPIC :** వాక్యం – లక్షణాలు

Name of the Student : Yanda. Divya
class and group : B.Sc. BHC (IInd) 3rd semester
Hall ticket No : 2022003106050
Date :

Signature of the lecturer

Signature of in-charge

① వాక్యాన్ని నిర్వచించి, వాక్య లక్షణాలను తెల్పండి?

A:- ఏ సంపూర్ణమైన భావాన్ని వ్యక్తీకరిస్తే, రెండు పదముల మధ్య ఉన్న సంబంధమును వాక్యం అంటారు. కేవలం పదాల కూర్పుగా భావాలను వ్యక్తం చేయలేము. పదాల నిర్మాణం వాక్యమునకు ఆ పదాలు ఏ క్రమంగా ఉండాలి! ఎలా ఉండాలి?. ఎలా ఉంటే వాక్యమవుతుంది? అనే అనుమానాలు వస్తాయి. ఉండవలసిన పదాలు భావం కలిగి ఉండాలి. పదాలు క్రమ పద్ధతిగా ఉండాలి. సంబంధమైన ఆకాంక్ష కలిగి ఉండాలి.

సంస్కృత భాషా వ్యాకరణము ప్రకారమైనా పదాలు క్రమపద్ధతిగా ఉండాలి -మైన అర్థాన్ని కలిగి ఉండి వాక్యం [illegible] వాక్యాలు -నవుతాయి.

వాక్య - లక్షణాలు :-

భారతీయ వైయాకరణులలో వాక్యం గురించి చెప్పిన వాటిలో ముఖ్యమైనది విశ్వనాథుని సాహిత్య దర్పణం లో వాక్య నిర్వచనం ప్రకారం వాక్యం గురించి వివరించారు. అందులో "యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి అనే" [illegible] మూడు లక్షణాలుగా కలిగిన పదసముదాయమే, వ్యక్తమైన వాక్యం అని చెప్పారు.

1. యోగ్యత:- పదాలకు అర్థాలకు మధ్య సంబంధంలో ఎలాంటి విరోధం లేకపోవడాన్ని యోగ్యత అంటారు.

Ex: నీళ్ళు చాల లోతుగా ఉన్నది.

నిప్పు చాల చల్లగా ఉన్నది.

2. ఆకాంక్ష :- వాక్యాన్ని ప్రారంభం చేసిన తరువాత పదాన్ని వినే, భావాన్ని, ఉత్కంఠతను గానీ తెలుసుకోవడానికి శ్రోత మనసులో కలిగే భావనను ఆకాంక్ష అని అంటారు.

Ex: రాముడు వచ్చాడు.

మాట్లాడ [illegible] పదం చెప్పడం. సమంజసం కాదు.

3. ఆసత్తి :- వాక్యంలోని పదాలు ఒక క్రమపద్ధతిలో ఉండడాన్ని ఆసత్తి అంటారు.
ఉదా: రాముడు రావణుని సంహరించాడు.
ఒకట్రెండు పదాలు ఒక్క మాట చెప్పిన అర్థం కాదు.

వాక్య నిర్మాణ సంబంధాలు :- పదాల మధ్య ఉండే పరస్పర సంబంధాలు 3 రకాలు.

1. స్థాన సంబంధం :- కొన్ని పదాలు కలిసి వాక్యం అయినప్పుడు పదాలు నిర్దిష్టమైన స్థానాల్లో ఉండాలి.
ఉదా: నా ఇల్లు కొత్తది. [సరియైనది.]
కొత్త నా ఇల్లు [సరియైనది కాదు.]

2. యోగ్యతా సంబంధం :- వాక్యంలోని ఒక పదం కొన్ని నిర్దిష్ట పదాలతోనే కలుస్తుంది.
ఉదా: అన్నమయ్య పాటలు రాశాడు. [యోగ్యతా సంబంధం ఉంది]
కొండవతి పాట రాసింది. [యోగ్యతా సంబంధం లేదు]


3. ఆదేశ సంబంధం :- ఒక వాక్యంలోని ఒక పదం స్థానంలో మరొక పదాన్ని ఉంచి, పదాలను మార్చి ఉంచడానికి సాధ్యమయ్యే ఇలాంటి పరస్పర సంబంధాన్ని ఆదేశ సంబంధం అంటారు.
ఆ ఇల్లు పెద్దది
ఇల్లు స్థానంలో బావి, దుర్గం, గోడ వంటివి ఉంచినా ఒకే అర్థంలో ఉంటుంది.

Name :- K. Menaka

II sem C.B.Z (Roll No → 26]

Page No.

# ప్రముఖ తెలుగు రచయిత :-




## గురజాడ అప్పారావు గారు

జననం :- సెప్టెంబర్ 21, 1862 విశాఖపట్నం జిల్లా, ఎలమంచిలి తాలూకా యస్. రాయవరం గ్రామం.

మరణం :- నవంబరు 30, 1915.

వృత్తి :- రచయిత, సంఘ సంస్కర్త, సాహితీకారుడు, హేతువాది, అభ్యుదయ కవి ॥మొ॥

ఉద్యోగం :- రచయిత, కవి [జీతం : 500/-]

ప్రసిద్ధి :- గురజాడ కన్యాశుల్కం

పదవి :- తెలుగు భాష మహాకవి

తల్లి-తండ్రి :- కౌసల్యమ్మ, వెంకట రామదాసు

భార్య :- అప్పల నరసమ్మ

గురజాడ అప్పారావు గారు (1862 సెప్టెంబర్ 21 - 1915 నవంబర్ 30) ప్రముఖ తెలుగు రచయిత. గురజాడ అప్పారావు తన రచనలు ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి గొప్ప సాహితీకారులలో ఒకరు. హేతువాది. 19వ శతాబ్దంలోను 20వ శతాబ్ది మొదటి దశకంలో అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను చేసే పనులు, మాటలు ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు ॥మొ॥ పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది.

దేశమును ప్రేమించుమన్నా (అతను రాసిన ప్రముఖ గేయం లోని ఒక భాగం ఇది :

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్
పాడి పంటలు పొంగిపొర్లే దారిలో
నువ్వు పాటు పడవోయ్
తిండి కలిగితే కండకలదోయ్
కండకలవాడేను మనిషోయ్
ఈసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడవోయ్

జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నింపవోయ్
అన్ని దేశాల్ క్రమ్మవలెనోయ్
దేశి సరుకులు నమ్మవలెనోయ్
డబ్బు తేలేనట్టి నరులకు"

Written by :- 1st
K. Menaka (C.B.Z)


పేరు :- తోరంగి దుర్గాశ్రీ

రోల్ నెం :- 57

తరగతి :- 1st B.Sc [B.H.C]

Hall tiked no :- 2122003106054

Badh :- 2 semistan




శ్రీ శ్రీ

జననం :- శ్రీరంగం శ్రీనివాసరావు 1910 ఏప్రిల్ 30 విశాఖపట్నం

మరణం :- 1983 జూన్ 15 వయస్సు 73 మద్రాసు

మరణ కారణం :- క్యాన్సరు వ్యాధి

వృత్తి :- కవి, పాటల రచయిత

జీవిత భాగస్వామి :- వెంకట రమణమ్మ సరోజ

పిల్లలు :- ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె నిడుమోలు మాలా

తల్లిదండ్రులు :- పూడిపెద్ది వెంకటరమణయ్య (తండ్రి) అప్పల కొండ (తల్లి)

కాలం :- 20వ శతాబ్దం (1910 - 1983)

రచనలు :- ప్రభవ, మహాప్రస్థానం, మరో ప్రస్థానం, ఖడ్గసృష్టి, మూడు యాభైలు, చరమరాత్రి, రేడియో నాటికలు.

బిరుదులు :- మహాకవి

విశేషాలు :- శతాబ్దపు [illegible] సృష్టికర్త అయిన తెలుగు సాహిత్య అభ్యుదయ కవి, కష్టజీవి కష్టజీవుల కవిత్వం రాసిన విప్లవ కవి శ్రామికులు, కర్షకులు, వీరులు పేదలు అనుభవించే కష్ట సుఖాలు కవితా ద్వారా తెలిపి సమాజానికి, ప్రతిభకు, శక్తికి, మధ్యతరగతికి, [illegible] ప్రయోగాలతో రచనలు చేశారు.

శ్రీరంగం శ్రీనివాసరావు ప్రముఖ తెలుగు కవి. విప్లవ కవిగా, గేయరచయిత, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ప్రసిద్ధుడు. ఈయన హేతువాది, నాస్తికుడు. మహాప్రస్థానం ఆయన రచనల్లో ప్రసిద్ధమైనది.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎన్ కాలేజీలో డెమాన్స్ట్రేటరుగా చేరాడు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరాడు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను ఉద్యోగం చేశారు.

Name : ch.kumari

Roll.No : 2122003106008

Group : B.H.C


year : 1st

Page No.

తెలుగు రచయిత/కవి

శ్రీ. విశ్వనాథ సత్యనారాయణ కవి సామ్రాట్

# Viswanatha Satyanarayana



జననం : సెప్టెంబర్ 10, 1895

మరణం : అక్టోబర్ 18, 1976

జన్మస్థలం: కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం. నందమూరిగ్రామం

రచనలు : ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము,

ప్రసిద్ధి : వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రక నవలలు, విశ్వనాథ మధ్యాక్కరలు, నన్నయ.

"కవి సామ్రాట్" ఈయన ప్రసిద్ధి

విశ్వనాథ సత్యనారాయణ 20వ శతాబ్దపు తెలుగు రచయిత. "కవి సమ్రాట్"
బిరుదాంకితుడు. ఆయన రచనలలో కవిత్వం, నవలలు, నాటు వేదు
నాటకం. చిన్న కథలు మరియు ప్రసంగాలు ఉన్నాయి ఆయన 1971 లో
పద్మభూషణ్ పురస్కారం మరియు తెలుగు సాహిత్యంలో తొలి "జ్ఞాన
పీఠ అవార్డును" అందుకున్నారు. ఆయన పద్యాల పేరులు "కవి
సమ్రాట్, కళాప్రపూర్ణ, పద్మభూషణ్, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత,
గౌరవ డాక్టరేట్లు. విశ్వనాథ యుల్లాడే వెన్నెయుడే అనే "క్రైస్తే"
వర్ణించాడు. 1916 లో "విశ్వేశ్వర శతకము" తో విశ్వనాథ రచనా ప్రస్థా
-నము ప్రారంభమైనది. అప్పటి జాతీయోద్యమ ప్రభావంలో ఆయన
లోనే "ఆంధ్రపౌరుషము" రచించాడు. విశ్వనాథ వారిది విశిష్టమైన శైలి.
ఆయన రచనల్లో లోకానుభవం తొంగి చూస్తుంది. ఆయన గురించి ఆయనే
చెప్పుకున్న ఈ వాక్యాలు ఆయన శైలిని వివరిస్తాయి. నా కవిత్వం అందు
నా జీవితంలోని అనుభవాలున్నాయి. విశ్వనాథ సత్యనారాయణ బొమ్మ
ఉన్న తపాలా బిళ్లను 26-04-2017 న విడుదల చేశారు. ఆంధ్రా లోని
అనేక సంప్రదాయములకు ప్రతినిధిగా ఆయనను "కవి సమ్రాట్" బిరుదుతో
సత్కరించింది. 1964 లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ "కళాప్రపూర్ణ" తో
సన్మానించింది. 1970 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవిగా
గౌరవించింది. జ్ఞానపీఠ అవార్డు పొందిన
తొలి తెలుగు రచయిత ఈయన. ఈయన
చాలా వరకు పద్యకావ్యాలు రాశారు

Name : challa-kumari
Group : B.H.C
Year : 1st year
semester: IInd

PRE-FINAL EXAMINATION

Name :- N.Harika  Class :- 2nd BHC (sem-III)

Subject :- Telugu  Roll. No :- 37

H.T. NO :- 2022D03106037

## అ - విభాగము

1\. జ: భాషా ప్రయోజనాలు :-

భాష నిత్య వ్యవహారంలో ఉపయోగించడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. ఆ భాషను మాట్లాడే ప్రజలు పలు ప్రయోజనాలు పొందుతారు.

1. భావాన్ని వ్యక్తీకరించడానికి, భావాన్ని గ్రహించడానికి భాష ఉపయోగపడుతుంది. భాష లేనిదే భావ వినిమయం ఉండదు. సంభాషణ సాగదు.
2. దైనందిన జీవితంలో తమ అవసరాలను తీర్చుకోడానికి భాష దోహదం చేస్తుంది.
3. జాతి సంస్కృతిని, సంప్రదాయాలను, సాహిత్యాన్ని భాష రక్షిస్తుంది.
4. వ్యక్తి వికాసానికి, జాతి అభివృద్ధికి భాష సాయపడుతుంది.
5. భాషా నైపుణ్యాలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. వ్యక్తిత్వ వికాసం ద్వారా నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది. సంస్కారాన్ని ప్రోది చేస్తుంది.
6. బోధనకు, అభ్యసనానికి భాష సాయం చేస్తుంది.
7. విజ్ఞాన సముపార్జన భాష మూలంగానే జరుగుతుంది.
8. సృజనాత్మకతను పెంచి, విభిన్న ప్రక్రియల్లో రచనా శక్తికి దోహదపడుతుంది.
9. మనుషుల్లో జాతీయ భావాలు కలిగించి, తద్వారా దేశభక్తిని, భావ సమైక్యతను కలుగజేస్తుంది.
10. కళకు సంబంధించిన పాట, పద్యం వంటి సాహిత్య రూపాలతో శ్రోతలకు ఆనందాన్ని కలుగజేస్తుంది.
11. వ్యాపార వాణిజ్యాలు, వృత్తుల నిర్వహణ, ఆదాయ సముపార్జన భాష వలననే జరుగుతాయి.

12. విజ్ఞానశాస్త్ర సంబంధ పరిశోధన ఫలితాలను సమీక్ష చేయడానికి ఆ ఫలితాలను తరతరాలకు అందించడానికి భాష ఉపయోగపడుతుంది.

13. సాంకేతికాంశాలకు, గణితము మొదలైన శాస్త్రాలకు సంబంధించిన పారిభాషిక పదాలు, భావాలు భాష ద్వారానే నేర్చుకొని చక్కగా విద్యావంతులు మేధావులు అవుతారు.

14. సాహిత్యం ఇతర కళల ద్వారా అనుభూతిని కలిగించడం, వృత్తుల వికాసాన్ని కలిగించడం భాష ద్వారానే జరుగుతుంది.
కాబట్టి మనుషులు భాషను కాపాడుకుంటూ, భాషా ప్రయోజనాలు పెంపొందించుకుంటూ అభివృద్ధిని సాధించుకోవాలి.

2. వాక్య - లక్షణాలు :-

జ:- ప్రౌఢవ్యాకర్త బహుజనపల్లి సీతారామాచార్యులు. "యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి అనే మూడు లక్షణాలు" కూడిన సమగ్రమైన, అర్థవంతమైన పదాల సముదాయమే వాక్యం" అని వాక్యానికి లక్షణాన్ని తెలిపారు.

1) యోగ్యత: పదాలకున్న అర్థాలకు పరస్పర సంబంధంలో వెలితి, వ్యతిరేకత లేకపోవడాన్ని యోగ్యత అంటారు. దీన్ని ఆంగ్లంలో Concord లేదా agreement లేదా congruence అంటారు.

2) ఆకాంక్ష: వాక్యాన్ని మొదలు పెట్టిన పిదప తరువాత పదాన్ని కాని, భావాన్ని గాని తెలుసుకోవాలని శ్రోత మనస్సులో కలిగే భావనను, లేక ఉత్కంఠను ఆకాంక్ష అంటారు.
ఉదా: రాముడు వచ్చాడు. ఈ వాక్యం శ్రోతకు సంపూర్ణంగా అర్థమవుతుంది. రాముడు అన్న వెంటనే తరువాత ఏమవుతుందో, ఏమి చెబుతాడో అనే ఉత్కంఠ కలగడాన్ని ఆకాంక్ష అంటారు. వచ్చాడు అని చెప్పిన తరువాత అర్థస్ఫూర్తి కలుగుతుంది.

3) ఆసత్తి: వాక్యంలోని పదాలు ఒక క్రమపద్ధతిలో ఉండడాన్ని 'ఆసత్తి' అంటారు. క్రమ పద్ధతిలో ఉంటేనే వాక్యం పూర్తి అవుతుంది. ఒక పదాన్ని ఒకప్పుడు, మరో పదాన్ని ఇంకోసారి చెపితే పదాల మధ్య సన్నిహిత సంబంధం ఉండదు. అర్థం కాదు.

అలాగే వాక్యంలో ఉండవలసిన పదాల క్రమం సరిగా లేకపోతే సమన్వయం కుదరదు.

ఉదా: రాముడు రావణుని సదా సంహరించుడు – ఈ వాక్యంలో ఒకరోజు రాముడు, మరో రోజు రావణుని, మూడో రోజు సంహరించాడు అని చెపితే వ్యాఖ్యానం వలన అర్థస్ఫూర్తి కలగదు.

ప్రాచ్య వ్యాకర్త వాక్యంలో ఉద్దేశ్యం, విధేయం అనే రెండు అంశాలుంటాయని చెప్పారు.

ఉద్దేశం: దేని గురించి చెప్తామో అది ఉద్దేశం.

విధేయం: ఉద్దేశం తప్ప మిగిలిన కర్త, క్రియ వంటి అంశాలు విధేయం.

ఉదా: రాముడు రావణుని సంహరించాడు. ఇందులో రాముడు ఉద్దేశం - కర్త, క్రియలు రావణుడు, సంహరించు అనేవి విధేయం

3. రేడియోల్లో కవిత్వం, కథ, నాటకం, ప్రసంగం, పాట, ముఖాముఖి, వార్తలు వంటి రకరకాల కార్యక్రమాలు ప్రసారమవుతాయి. రేడియో శ్రోతల్లో అందరూ అక్షరాస్యులై ఉండరు. నిరక్షరాస్యులు అధికభాగం ఉంటారు. అందువలన పత్రికలకు రాసినట్టు రేడియోలను రాయడం కుదరదు.

1) ముద్రితమయ్యే పత్రికల భాష కంటే రేడియో రచనల్లో భాష మరింత సరళంగా ఉండాలి.

2) పామరులు సైతం వినగానే అర్థం చేసుకునే స్థాయి కలిగిన పదాలనే రచనల్లో ఉపయోగించాలి.

3) మూడు, నాలుగు పదాలకు మించిన వాక్యాలు రాయకూడదు. పెద్ద వాక్యాలు రాస్తే శ్రోతలకు అన్వయం కుదరక అర్థం చేసుకోలేరు.

4) ఉద్వేగం, ఉత్సాహం, ఆశ్చర్యం, బాధ, ఆనందం వంటి భావాలను వ్యక్తం చేసే పదాలను సందర్భానుసారంగా వాడుకోవాలి.

5) మాండలికాలు ఎక్కువగా వాడకూడదు. ప్రామాణిక భాషనే వాడాలి. మాండలిక పదాలు వాడినా అందరికీ అర్థమయ్యే వాటినే వాడాలి.

6) శైలి శ్రోతలందరినీ ఆకట్టుకునే విధంగా ఉండాలి.

7) అనవసరమైన విషయాలు, ఉపోద్ఘాతాలు ఉండకూడదు.

8) జరుగుతున్న కార్యక్రమాన్ని గురించి శ్రోతలకు ఎప్పుడు విన్నా తెలిసే విధంగా రచన సాగాలి.

9) ఇంటర్వ్యూ చేసేటప్పుడు కనీసం నిమిషానికి ఒకసారి వ్యక్తి పేరు ప్రస్తావించాలి. ప్రస్తావించకపోతే కార్యక్రమాన్ని మధ్య నుంచి వినేవారికి

ఎవరితో మాట్లాడుతున్నారో అర్థం కాదు.

ఈ నియమాలను పాటిస్తూ రేడియో కార్యక్రమాలకు రచన చేస్తే అది శ్రోతలకు అర్థమౌతుంది. ఆకట్టుకుంటుంది.

4. వ్యక్తులు గాని, సంస్థలు గాని బ్లాగ్‌లను నిర్వహిస్తుంటారు. బ్లాగ్ అంటే ఒకరి బ్లాగ్‌ను నవరణ చేయడం, లేదా ఒకరి బ్లాగ్‌కు సవరణలు, వివరణలు, వ్యాఖ్యలు పంపడం అనే అర్థాలున్నాయి.

బ్లాగ్ అనే పదం వెబ్‌లాగ్ అనే పదం నుంచి వచ్చింది. వెబ్‌లాగ్ అంటే ఏదైనా ఒక సర్వర్‌కి సంబంధించిన ఫైళ్ళ సమాహారం. బ్లాగ్ అంటే ఒక వ్యక్తి, సంస్థ దీర్ఘకాలికంగా సొంత ఆలోచనలను, సమాచారాన్ని నవీనీకరిస్తూ పోవడం. అమెరికాకు చెందిన పీటర్ 1999లో పోస్ట్ కి కోసం ప్రయోగం చేసి దీన్ని సృష్టించాడు. తరువాత ఇంగ్లాండ్‌కు చెందిన విలియమ్ తన సంస్థలో బ్లాగ్ అనే పేరును వినియోగించాడు. అప్పటి నుంచి దీనికి బ్లాగ్ అనే పేరు స్థిరపడింది.

బ్లాగులు కూడా వెబ్‌సైట్లే. ఏదైనా అంశంపై వ్యాఖ్యానాలు, కార్యక్రమాలతో కూడిన సమాచారాన్ని. దానికి సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఈ వెబ్‌సైట్లలో పొందుపరుస్తారు. దీనిలో ఒక అంశంపై వ్యాఖ్యానాలు, వార్తలు అధికంగా ఉంటాయి.

కొన్ని బ్లాగులను వ్యక్తిగత అభిరుచులు, అవసరాలు, సమాచారాల కోసం వినియోగిస్తారు. వీటిని వ్యక్తిగత ఆన్‌లైన్ డైరీలు అని కూడా అంటారు. పాఠకులు, భావ సారూప్యం ఉన్నవారు తమ అభిప్రాయాలను, వివరణలను, స్పందనలను పంపించడానికి బ్లాగులు ఉపయోగపడతాయి. వాటిని కూడా ఇదే బ్లాగులో పొందుపరచవచ్చు.

సమాచార సాధనంగా ఇప్పుడు బ్లాగులకు మంచి ఆదరణ ఉంది. జర్నలిస్టులు కూడా ప్రతిరోజు కొత్త విషయాలతో బ్లాగులను నిర్వహిస్తున్నారు. అర్థవంతమైన సమాచారాన్ని పంచుకోవడం కోసం పనికివచ్చే బ్లాగులను కొంతమంది స్వేచ్ఛ పేరుతో పుకార్లను సృష్టించి దుర్వినియోగం చేయడం విచారించవలసిన విషయం.

8. ఈజిప్టులో ఉన్న నేల చాలా సారవంతమైనది. ఎప్పుడంటే నైలునదికి దగ్గరగా ఉన్న సాగు భూములలోకి నీరు వచ్చినప్పుడు. నైలు నది సముద్రమునకు దగ్గరగా ప్రవహిస్తున్నప్పుడు అనేక శాఖలుగా చీలి సారవంతమైన డెల్టాగా రూపొందుతుంది. నేల చాలా నున్న సమతలంగా ఉంటుంది. దున్నటం, సాగు చేయటం చాలా తేలిక. కావున ఆ ప్రాంతములు చాలా సాంస్కృతికపరంగా ఉంటాయి. అంతేకాకుండా సముద్రమునకు దూరంగా ఉన్న లోతట్టు ప్రాంతాలలో కొన్ని సాగు ప్రాజెక్టులు కలవు. కాని ఈజిప్టులోని చాలా ప్రాంతాలు పొడిగ, ఇసుక ఎడారులుగానే ఉంటాయి. అదికాకుండా లోతట్టు ప్రాంతాలలో నీటి ఎద్దడి తీవ్రత చాలా ఎక్కువ. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో శుభ్రమైన ఆహార లభ్యత తక్కువ. ఫలాలు మరియు కూరగాయల లభ్యత తక్కువ. ఎందువలనంటే నీటి లభ్యత లేనందువలన అవి ఎక్కువగా పండవు. చెరకు మరియు గోధుమలు ప్రధాన పంటలు ఇక్కడ. బీడు భూములలో పశువుల కాపరులు పశువులను మరియు ఒంటెలను పెంచుతుంటారు.

## ఆ- విభాగము

9. భాషలో వర్ణాలు ఏర్పడిన తరువాత వర్ణాల సముదాయం పదంగా రూపుదిద్దుకుంటుంది. అటువంటి కొన్ని పదాలతో వాక్యం తయారవుతుంది. వాక్యం కారణంగానే మనిషి తన భావాలను, తన అనుభవాలను ఇతరులకు తెలియజేస్తాడు. కాబట్టి భాషా నిర్మాణంలో వర్ణం, తరువాత పదం, ఆపైన వాక్యం ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. ఆ మూడింటిని గురించి చర్చించుకుందాం.

వర్ణం : కంఠధ్వనులకు గుర్తులుగా వర్ణాలు తయారయ్యాయి, ధ్వనుల్లో ప్రధానమైన వాటిని వర్ణాలుగా గుర్తించారు. వర్ణంగా గుర్తింపు పొందిన ధ్వనులకు ప్రత్యేకమైన లిపి చిహ్నం ఉంటుంది. వర్ణం అంటే ఒక ధ్వని మాత్రమే కాదు. కొన్నిసార్లు ధ్వనుల సమూహం కూడా వర్ణమే అవుతుంది. అ అనేది ఏవిధంగా వర్ణమవుతుందో (క్+ఒ) = కొ అనే ధ్వనుల సమూహం కూడా వర్ణమే అవుతుంది.

వర్ణాల కలయికతో పదాలు, పదాలతో వాక్యాలు ఏర్పడి భాషా నిర్మాణం జరుగుతుంది. పరిమితమైన ఈ వర్ణాలతో అపరిమితమైన వాఙ్మయం, సాహిత్యం సృష్టి జరిగింది. వర్ణాలకు అర్థం లేదు గాని, వర్ణాలతో ఏర్పడే పదాలకు అర్థం ఉంటుంది. పదానికి ఉండే అర్థం వాచ్యార్థం, ప్రతీయమానార్థం అని రెండు విధాలు. నిత్య వ్యవహార జ్ఞానం వాచ్యార్థంతోను, సాహిత్యం ప్రతీయమానార్థంతోనే సంబంధం కలిగి ఉంటాయి.

**పదం - ప్రాధాన్యం :-** అర్థవంతమైన వర్ణాల సమూహాన్ని పదం అంటారు. పదాల రూపం నుంచి మార్పులు, చేర్పుల ద్వారా కొత్త రూపాలను తయారు చేసుకోవచ్చు. ఈ చేర్పులు మూలరూపమైన పదాల చివర జరిగితే దాన్ని ప్రత్యయం అంటారు. రూపాల చివర డు, రు, వు, లను, ము అనే ప్రత్యయాలు చేరుతాయి. నామవాచకాల చివర, క్రియా ధాతువుల చివర విభక్తి ప్రత్యయాలను చేర్చుకుంటూ లింగభేదంతో, వచన భేదంతో, క్రియారూపాలను అనుసరించి, కాలాలను అనుసరించి పదాలు ఏర్పడతాయి. సంస్కృతాది భాషల నుంచి కూడా విభక్తి ప్రత్యయాలు చేర్చి పదాలను తెచ్చుకుంటాం. ఈ విధంగా భాషలో అనంతమైన పదాలు తయారవుతాయి.

తెలుగు వ్యాకర్తలు తెలుగులోని పదాలను నాలుగు భాగాలుగా విభజించారు. సంస్కృత ప్రాకృతాలకు సమమైన పదాలను తత్సమాలు అంటారు. సంస్కృత ప్రాకృతాల నుంచి పుట్టిన పదాలను తద్భవాలు అంటారు. తెలుగుదేశంలో వ్యవహారంలో ఉన్న పదాలను దేశ్యాలు అంటారు. లక్షణ విరుద్ధ పదాలను గ్రామ్యం అంటారు. ఈ గ్రామ్య పదాల్లో మహాకవులు ప్రయోగించిన పదాలను అనింద్యగ్రామ్యాలు, ఆ పదాలలోని మనం ఉపయోగించుకోవచ్చును. తమిళము, కన్నడము, మలయాళం నుంచి కొన్ని మాటలు తెలుగులోనికి చేరాయి. అలాగే హిందుస్థానీ భాషలైన మరాఠీ, ఒరిస్సా భాషల నుంచి కొన్ని పదాలు వచ్చాయి.

వాక్యం- ప్రాధాన్యత : భావ ప్రకటనకు భాషా రూపమే వాక్యం. ఈ వాక్యం పదాలతో ఏర్పడుతుంది. వాక్యంలో పదాలు క్రమపద్ధతిలో ఉంటేనే అది అర్థవంతమవుతుంది. మన భావాలను, అభిప్రాయాలను ఇతరుల స్పష్టంగా తెలుసుకొనేటందుకు, ఇతరుల అభిప్రాయాలు తెలుసు కొనేందుకు వాక్యం ఉపయోగపడుతుంది. ఒక సంపూర్ణ భావాన్ని వ్యక్తీకరిస్తూ రెండు విరామ చిహ్నాల మధ్య ఉండే ఉచ్చారణను వాక్యం అంటారు.

తెలుగులో వాక్యాన్ని ఒక్క ప్రౌఢ వ్యాకర్త మాత్రమే గుర్తించాడు. ప్రౌఢ వ్యాకరణంలో 'వాక్యపరిచ్ఛేదం' పేరుతో వాక్యాన్ని గురించి చర్చించాడు. పరివర్తన వ్యాకరణం ద్వారా ఎన్ని సాధు వాక్యాలనైనా సృష్టించుకోవచ్చు. తెలుగులో నామీకరణాలపై చేకూరి రామారావు పరిశోధన చేశాడు. ఒకరు చెప్పిన వాక్యాన్ని అదే వక్తగాని, ఇతరులుగాని పునశ్చరణ చేస్తే దాన్ని అనుకృతి అంటారు. ఇది ప్రత్యక్షానుకృతి, పరోక్షానుకృతి అని రెండు విధాలుగా మారుతుంది.

వాక్య నిర్మాణాన్ని బట్టి వాక్యాలను సామాన్య వాక్యాలు, సంశ్లిష్ట వాక్యాలు, సంయుక్త వాక్యాలు అని విభజించుకోవచ్చు. వీటి ప్రయోగాలను భిన్న సందర్భాలలో భిన్న ప్రయోజనాలు ఉంటాయి. వాక్యం ఉపయోగం గురించి తెలుసుకోవడం వలన భాషా నిర్మాణంలో వాక్య ప్రాధాన్యం మనకు అర్థమవుతుంది. సామాన్య వాక్యాలలోను, సంశ్లిష్ట వాక్యాలలోను, సంయుక్త వాక్యాలలోను ఎన్నో రకాల వాక్యాలు వైవిధ్యంగా కనిపిస్తాయి అలాగే అర్థాన్ని బట్టి వాక్య స్వరూపంలో మార్పులు వస్తాయి.

ఈ విధంగా భాషా నిర్మాణంలో వర్ణం, పదం, వాక్యం విశేష ప్రాధాన్యాన్ని పొంది, ఉన్నతమైన వాఙ్మయాన్ని, సాహిత్యాన్ని సృష్టించడానికి కారణమవుతున్నాయి.

10. జ: పాశ్చాత్య విమర్శకులు సంస్కృత ఆలంకారికుల మాదిరిగా కావ్య శరీరాన్ని,
కావ్యాత్మను విడివిడిగా నిర్వచించలేదు. పాశ్చాత్య విమర్శకుల్లో కవులు
కొందరున్నారు. కవులు, విమర్శకులు అయిన వారున్నారు. కవిత్వాన్ని గురించి
మొట్టమొదట నిర్వచించిన పాశ్చాత్య సాహిత్యవేత్త అరిస్టాటిల్. ఆయన "కవిత్వం
కళలు అన్నీ ప్రకృతికి అనుసరణాలు" అని అనుకరణ సిద్ధాంతాన్ని
ప్రతిపాదించాడు.

పాశ్చాత్య విమర్శకుల్లో ఎక్కువమంది అనుభూతి, ఆవేశం అనే వానిని
ఆధారం చేసుకొని కవిత్వ స్వరూప స్వభావాలను తెలియజేశారు. వర్డ్స్‌వర్త్
"Poetry is the overflow of powerful feelings" (తీవ్ర అనుభూతుల
స్వచ్ఛంద విజృంభణమే కవిత్వం) అని అన్నారు.

జె.యస్.మిల్ "But the throughts and words in which
emotion spontaneously embodied itself" (ఆవేశం స్వచ్ఛంద
-ంగా శబ్దార్థాలుగా రూపొందడమే కవిత్వం) అని చెప్పాడు.

జాన్ రస్కిన్ "The suggestion by the imagination of noble
grounds for noble emotions" (ఊహ ద్వారా ఉదాత్తావేశాలకు ఉత్తమ
ఆలంబనం కల్పించేది కవిత్వం) అన్నారు.

"In a general sense may be defined as the expression of
imagination" (ఊహాశక్తి ప్రకటనకు కవిత్వం). ఇది షెల్లీ అభిప్రాయం.
షెల్లీ చెప్పిన విధంగానే హాజ్లిట్ "The language of imagination"
(ఊహాశక్తి ప్రకటనయే కవిత్వము) అని నిర్వచించాడు.

కార్లైల్ అనే సాహిత్యవేత్త లయను దృష్టిలో ఉంచుకొని
"Poetry we will call musical thought" (సంగీతాత్మకమైన
ఆలోచనయే కవిత్వం) అని చెప్పారు.

E.A పో కార్లైల్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ "The rhythmic
creation of Beauty" (లయబద్ధమైన సౌందర్య సృష్టి కవిత్వము అని
నిర్వచించాడు.

మాథ్యూ ఆర్నాల్డ్ అనే సాహితీవేత్త వ్యక్తీకరణను దృష్టిలో ఉంచుకొని "The most delightful and perfect form of utterance that human words can reach" - (శబ్ద సంపద అందుకోగల సంపూర్ణమైన, ఆనందప్రదమైన స్వరూపమే కవిత్వం) అని నిర్వచించాడు.

కాలరిడ్జ్ మాత్రం కవిత్వ ప్రయోజనాన్ని మనసులో ఉంచుకొని కవిత్వాన్ని నిర్వచించాడు "Poetry is the antithesis of Science having for its immediate object pleasure but not truth" (కవిత్వం విజ్ఞాన శాస్త్రానికి విరుద్ధమయింది. దాని ప్రయోజనం ఆనందం తప్ప సత్యం కాదు) అని చెప్పాడు.

శామ్యూల్ జాన్సన్ - ఛందోబద్ధమైన రచన కవిత్వం. (ఛందోబద్ధమైన రచన కవిత్వం, హేతువాదానికి భావనాశక్తిని జతచేసి, సత్యాన్ని ఆనందాన్ని సమ్మేళనం చేయగల కళ కవిత్వం" అని నిర్వచించాడు. ఆయన ఛందోబద్ధమైనదే కవిత్వమని కవిత్వ రూపాన్ని పేర్కొన్నాడు, కాని తరువాతి వారు ఛందోబద్ధమైనదే కవిత్వమనడాన్ని ఖండించారు.

ఈ విధంగా పాశ్చాత్యులు అనుభూతి, ఆవేశం, ఊహ, భాష, వ్యక్తీకరణ, ప్రయోజనాలకు దృష్టిలో ఉంచుకొని నిర్వచనాలు చెప్పారు.

11. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం అభివృద్ధి చెందే క్రమంలో విదేశీ పరిజ్ఞానాలను, పొందేటందుకు అనువాదం అవసరమవుతూ ఉంది. సందర్భానుసారం అనువాదకులు అనేక రకాల పద్ధతులను అనుసరిస్తున్నారు.

1. <u>మూల విధేయానువాదం</u>: ఈ పద్ధతిలో మూల భాషలోని ప్రతి అంశాన్ని ఉన్నది ఉన్నట్టుగా అనువదించాలి. అనువాదకుడు అధికంగా స్వేచ్ఛ తీసుకోకూడదు. మూలభాషలో ఉన్న పలుకుబడి లక్ష్య భాషలో లేకపోతే, ఆ పదాన్ని శోధించిన తెలుసుకొని ప్రయోగించాలి. మూల గ్రంథ రచయిత కాలం నాటి పదజాలాన్ని శోధించి, సాధించి అనువాదకుడు ప్రయోగించాలి. ఆ రచయిత కాలం నాటి ప్రకృతి సంబంధమైన చెట్లు ఇప్పుడు లేకపోయినా వాటి పేర్లను సాధించి అనువాదంలో వాడుకోవాలి.

2. <u>స్వేచ్ఛానువాదం</u> : ఛందోబద్ధమైన కవిత్వం వంటిది యాంత్రిక అనువాదమయితే, ఛందో బందోబస్తులు లేని వచన కవిత్వం వంటిది స్వేచ్ఛానువాదం అని చెప్పవచ్చు. ప్రపంచంలో తొంభై శాతం అనువాదాలు స్వేచ్ఛానువాదాలే, స్వేచ్ఛానువాద పద్ధతిలో భావానువాదం ఉంటుంది. అనువాదకుడు తనకు నచ్చిన శైలిలో అనువాదం చేయవచ్చు. ఇది పాఠకులను ఆనందింపజేస్తుంది.

అనువాదకుడు శ్రుతి మించిన స్వేచ్ఛ తీసుకుంటే మూల రచయితకు అన్యాయం జరుగుతుంది. అనువాదకుడు మంచి అనువాదం చేయకపోతే మూల రచయితకు అపకీర్తి వస్తుంది. అనువాదకుడు ప్రతిభావంతుడు అయితే అనువాదమయినా స్వతంత్ర రచనగా గుర్తింపు వస్తుంది.

3. <u>నుడికారపు అనువాదం</u> : భాషకు జాతీయాలు, పదబంధాలు, నానుడులు అలంకారాల వంటివి. మూల భాషలోని జాతీయాలను, పదబంధాలను అనువాదం చేసేటప్పుడు రచయిత వానికి సమానార్థకాలైన లక్ష్య భాషలోని జాతీయాలను, పదబంధాలను ఎంపిక చేసుకొని వానిలోకి అనువదించాలి. అంటే అనువాదకునికి రెండు భాషల్లోని జాతీయాల పైన పద బంధాల పైన మంచి పరిజ్ఞానం ఉండాలి, రెండు ఉదాహరణలను చెప్పుకుందాం.
1. అరిచే కుక్క కరవదు (తెలుగు) 2. అభ్యాసం కూసు విద్య
ఒక సాహిత్య గ్రంథాన్ని, నవలను కథలను, జీవిత చరిత్రను అనువాదం చేసేటప్పుడు ఆ రచనలోని జాతీయాలను, పద బంధాలను లక్ష్య భాషలోని జాతీయాలతో, జాతీయాలతో అనువాదం చేస్తే పాఠకుల ఆనందించెందుతారు.

4. <u>యాంత్రిక అనువాదం</u> : ఇప్పుడు కంప్యూటర్లు కూడా అనువాదాలు చేస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచీకరణ కారణంగా ప్రపంచం అభివృద్ధి చెందడంలో కంప్యూటర్ ఒక భాగమయింది. అలాగే కంప్యూటర్ ద్వారా జరిగే అనువాదం కూడా అవసరమయింది. కాకపోతే కంప్యూటర్ ద్వారా జరిగిన అనువాదాన్ని సవరించుకునే అవకాశం ఉండదు.

యాంత్రిక అనువాదానికి భాషాశాస్త్ర పరిజ్ఞానం ఎంతో అవసరం. కంప్యూటర్‌లోకి మూల లక్ష్య భాషలోని అన్ని విషయాలను ముందుగా అనుసరించగలిగితేనే ఈ అనువాదం సాధ్యమవుతుంది.

5. <u>సాహితీ ప్రక్రియల అనువాదం</u>: ఇతర భాషల్లో ఉన్న సాహితీ ప్రక్రియలకు చెందిన ప్రసిద్ధ రచనలను అనువదించడం అనువాద ప్రక్రియల్లో ఉత్తమమైనదిగా అనువాదకులు భావిస్తారు. సాహితీ ప్రక్రియల వాదానికి నైపుణ్యం, సామర్థ్యం ఉండాలి. సాహితీ ప్రక్రియల్లో ఉండే సాంస్కృతిక వైవిధ్యాలు, హాస్యం, భావోద్రేకాలు వంటి వాటిని జాగ్రత్తగా శ్రద్ధతో అనువదించడం అంటే కత్తితో సాము చేయడమే. ప్రత్యేకించి ఆ ప్రక్రియల్లో కవిత్వాన్ని అనువాదం చేయడం చాలా కష్టమైన పని.

తెలుగులో శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, ఏటుకూరి బలరామమూర్తి, పి.వి. నరసింహారావు, ముప్పాళ్ళ రంగనాయకమ్మ తదితరులు అనువాదంలో నిష్ణాతులుగా పేరు పొందారు. పి.వి. నరసింహారావు విశ్వనాథ వారి 'వేయిపడగలు' నవలను 'సహస్ర ఫణ్' పేరిట హిందీలోకి అనువదించగా దానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తెలుగులోని ప్రాచీన కవిత్వమంతా సంస్కృతం నుండి అనువదించినదే. కవిత్రయం, పోతన, శ్రీనాథుడు తదితర కవులు స్వతంత్ర రచనలు అనిపించే విధంగా అనువదించారు.

6. <u>శాస్త్రానువాదం</u>: ఆంగ్లంలో ఉన్న శాస్త్ర సాంకేతిక గ్రంథాలను ప్రాంతీయ భాషల్లోనికి అనువాదం చేయడానికి ఈ పద్ధతి ఉపయోగిస్తుంది. శాస్త్రానువాదానికి మూల భాషలో మంచి పరిజ్ఞానం ఉండాలి. ఈ విజ్ఞాన శాస్త్ర గ్రంథాల అనువాద విషయంలో పారిభాషిక పదాలను సృష్టించుకోవడం పెద్ద సమస్య. Oxygen ను ఆమ్లజని అని Hydrogen ను ఉదజని అని చేసిన అనువాదాలు ప్రచారం పొందాయి. కొన్ని అనువాదాలు ప్రచారానికి నోచుకోలేదు. తెలుగులో సమానార్థక పదాలు లభ్యం కాకపోతే ఆంగ్లపదాలను లిప్యంతరీకరణ చేసి వాటినే వాడడం సమంజసమని చాలామంది అభిప్రాయం. సాంకేతిక గ్రంథాలను, వైద్య శాస్త్ర గ్రంథాలను అనువదించేటప్పుడు అనువాదకునికి అనేక సమస్యలు ఎదురవుతాయి.

ముఖ్యమైన ఈ అనువాదాలతో పాటు ఇంకా వ్యాపారపరమైన అనువాదాలు, పరిపాలనా సంబంధమైన అనువాదాలు, వ్యాకరణ అనువాదాలు, కోశానువాదాలు, ధ్వనిశాస్త్రానువాదాలు, న్యాయ శాస్త్రానువాదాలు వంటివి ఎన్నో రకాల అనువాదాలు ఉన్నాయి.

12. జ:- ముద్రణా మాధ్యమాన్ని అచ్చు మాధ్యమం అనికూడా అంటారు. సమాచారం ఒకరి నుండి ఇంకొకరికి చేరడానికి ఈ మాధ్యమం ఉపయోగపడుతుంది.

నాగరికత పెరిగి కొనసాగుతూ ఉన్నంతవరకు భద్రపరచదగ్గ సమాచారం అంతా ముద్రణా మాధ్యమంలో క్షేమంగానే ఉంటుంది. మానవ చరిత్రలో జరిగిన అనేక సంఘటనల్లో ప్రజల జీవన సరళినే కాకుండా వారి మనసులను, హృదయాలను ప్రభావితం చేసింది ముద్రణా విధానమే.

కాగితం తయారీకి, ముద్రణా విధానం పెరగడానికి చైనా దేశం వారు కృషి చేశారు. చైనా భాషకు చెందిన సంకేతాలను కొయ్యల మీద చెక్కి, వాటిపై సిరా పూసి ఒత్తడంతో వాళ్ళ ప్రయత్నాలు మొదలయ్యాయి. చైనా లిపిలో అక్షరాలు కాక సంకేతాలుంటాయి. ఈ సంకేతాలను అచ్చులలో ముద్రించే విధానం చైనాలో 13వ శతాబ్దంలోను, కొరియాలో 14వ శతాబ్దంలోను ప్రారంభమయింది.

ఐరోపాలో మొదట్లో బొమ్మలతోనే ముద్రణ ప్రారంభమయింది. కొయ్యదిమ్మలతో చెక్కపలకలను తయారు చేశారు. తరువాత మత గురువుల బొమ్మలను ముద్రించారు. తరువాత బొమ్మలకు పదాలను చేర్చాలనుకున్నారు. కానీ అది ఇబ్బందిగా ఉండేది. అప్పుడే ఐరోపాలో లోహంతో అచ్చులను తయారు చేసి ముద్రించడానికి అనుకూలంగా పదాలుగా వాక్యాలుగా చేర్చి ముద్రించారు.

దీనికి కావలసిన కాగితం అరబ్బుల నుంచి చైనా నుంచి లభించేది. క్రమంగా ఈ ముద్రణ అందరికీ అందుబాటులోకి వచ్చింది.

ఆ రోజుల్లో చదవడం, రాయడం తెలిసిన వాళ్ళందరికీ పరిస్థితి లాగ ఉండేది. చేత్తో రాసిన పుస్తకాలు తక్కువగా ఉండేవి. అవి ఆశ్రమాల్లోని సన్యాసులకు, మతగురువులకు, చర్చి అధికారులకు, ఆచార్యులకు మాత్రమే అందుబాటులో ఉండేవి. ముద్రణ వల్ల అవి అందరికీ అందుబాటులోకి వచ్చింది.

ముద్రణను తొలిత ఎవరు ప్రారంభించారు? అనే విషయంలో సందిగ్ధత ఉంది. మూడు, నాలుగు దేశాల వాళ్ళు తమ దేశీయులే తొలిత ప్రారంభించారని స్వతంత్ర బిరుదులు ఏర్పాటు చేశారు. ఆ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు.

3\. భాష నియమబద్ధమైనది. వ్యక్తులు సంఘజీవులుగా పరస్పరం ప్రయోజనం పొందడానికి భాషను వినియోగించుకుంటారు. ఇది సామాజిక నడవడికలో భాగంగా ఉంటుంది. అంతేగాక భాష భావ వ్యక్తీకరణకు సాధనం. మనుష్యులు తమ భావాలను, ఆకాంక్షలను ఎదుటి వారికి చెప్పడానికి భాష ఉపయోగపడుతుంది. భాష వలననే మనిషి జీవితం, జీవనం ఆధునికతను సంతరించుకుంది. అభిప్రాయ ప్రకటన తరువాత కాలంలో లిపిని పొంది రాత పూర్వకంగా ఎదిగింది.

ఇంటర్నెట్ అందుబాటులోనికి వచ్చిన తరువాత వెబ్‌సైట్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సప్, బ్లాగ్ మొదలైన సామాజిక మాధ్యమాలు ఈ సేవలను ముమ్మరం చేశాయి. ఇన్ని రకాల మాధ్యమాల ద్వారా జరిగే సమాచార మార్పిడి వలన ఎన్నో ఉపయోగాలు జరుగుతున్నాయి. ఈ ఉపయోగాలు అనంతమనే చెప్పుకోవాలి, వ్యక్తిపరంగాను, సామాజిక పరంగాను ప్రసార మాధ్యమాలు కీలకమైన పాత్రను పోషిస్తున్నాయి.

1) రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల పరిరక్షణలో మాధ్యమాలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్నాయి. రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ, ప్రజల హక్కులను కాపాడుతున్నాయి.

2) సమాజంలోని వివిధ వర్గాల శ్రేయస్సు, జాతీయవాదం, దేశ సంక్షేమం పరమావధిగా మాధ్యమాలు పని చేస్తున్నాయి. జరుగుతున్న వాస్తవాలను యథాతథంగా ప్రజలకు అందించి, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాయి.

3) భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి మరియు మాధ్యమాలు గొప్ప పాత్ర పోషించాయి. దేశభక్తిని ప్రజల్లో వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్యం గురించి ప్రజలకు తెలియజెప్పి స్వాతంత్ర్య కాంక్ష రగిలించాయి.

4) స్వాతంత్ర్యానంతరం దేశ ప్రగతి కోసం మాధ్యమాలు కృషి చేస్తున్నాయి. ప్రజా సంక్షేమం. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కలిగేటట్లు చొరవ తీసుకుంటూ ముందుకు సాగుతున్నాయి.

5) ప్రతి అంశంపైన వివిధ కోణాల నుంచి సమాచారం అందడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవడం, విజ్ఞానం పొంది చైతన్యం పొందడం

15వ శతాబ్దంలో లోరెన్స్ కాస్టర్ తొలి పుస్తకాన్ని ముద్రించాడని అనుకుంటున్నా గూటెన్‌బర్గ్ అనే జర్మనీ దేశస్థుడు కొత్త పద్ధతులలో ముద్రణకు వన్నెలద్దాడు. ఆయన ఒక దశాబ్దంలో ప్రారంభించి బైబిల్ మొత్తాన్ని 1282 పేజీల్లో ముద్రించాడు.

<u>వికాసం</u>: ముద్రణా మాధ్యమం ప్రభావంతో మధ్యయుగం అంతరించింది. మానవుని మేధస్సు వికసించింది. బానిసత్వం, అజ్ఞానం తొలగిపోయాయి. సుదూర ప్రాంతాల ప్రజల మధ్య భావ వినిమయం సాధ్యమయింది. శాస్త్రజ్ఞులు కొత్త ఆవిష్కరణలు చేశారు. సముద్రాలకు ఆవతల ఉన్న దేశాల గురించి తెలిసింది. ప్రజలను పాలకులు అజ్ఞానాంధకారంలో ఉంచాలని ప్రయత్నిస్తుంటే ముద్రాక్షరాలు మెరుపు తీగలై వారికి జ్ఞాన కాంతులను అందచేశాయి. జర్మనీలో రైతాంగ విప్లవానికి మార్టిన్ లూథర్ కింగ్ రాసిన పుస్తకమే కారణమయింది. రోమన్ సామ్రాజ్యంలో సంస్కరణలు ప్రారంభమయ్యాయి.

పుస్తకాలు, వార్తాపత్రికలు నాగరికుల జీవితంలో అంతర్భాగాలు అయ్యాయి. జాతి పరిణతికి అక్షరాస్యత కొలమానం అయింది. అచ్చులను చేతితో కూర్చడం, ముద్రించడం కొన్ని శతాబ్దాల పాటు సాగింది. కాని రాను రాను సమాచారాన్ని త్వరగా అందజేయవలసిన అవసరం కలిగింది. వార్తాపత్రిక వంటి దానిని 1529లో తొలిసారి ప్రచురించారు. ఒక శతాబ్దం తరువాత 1622లో నెథేనియల్ బటర్ అనే ఆంగ్లేయుడు 'వీక్లీ న్యూస్' అను పత్రికను ప్రారంభించాడు. దాని తరువాత వరుసగా చాలా పత్రికలు వచ్చాయి. కాని అప్పటికి పత్రిక నెలకొల్పాలంటే ముందుగా లైసెన్స్ పొందవలసిన అవసరం ఉండేది. పత్రికల ప్రభావాన్ని గుర్తించిన పాలకులకు, పత్రికలకు మధ్య ఘర్షణలు జరిగేవి. 1702లో డెయిలీ కొరంట్ అనే దినపత్రిక ఇంగ్లండ్‌లో ప్రచురింపబడింది. అప్పటికి సెన్సార్‌షిప్ నిబంధనలు తొలగిపోయాయి. కాని ప్రభుత్వం పత్రికా పన్ను విధించింది. స్టాంపు చట్టం పేరుతో అది 1855 దాకా కొనసాగింది.

ఈ విధంగా ముద్రణా మాధ్యమం సమున్నత స్థాయికి ఎదిగి తన పరిధిని పెంచుకుంటూ వికాసం చెందింది.

సులభమవుతుంది. ఇది మాధ్యమాల వలననే అందుకుంటున్నారు. భిన్న కోణాలకు. భిన్న ఆలోచనలకు ప్రసార మాధ్యమాలు వేదికలుగా ఉంటున్నాయి. అందువలన వ్యక్తి నుంచి సమాజం, అక్కడి నుంచి దేశం చైతన్యాన్ని అందిపుచ్చుకుని శక్తిమంతంగా అవడానికి మాధ్యమాలే దోహదం పడుతున్నాయి.

6) సామాజిక మాధ్యమాల ద్వారా 'ఇన్‌స్టంట్ జర్నలిజం' రూపంలో వస్తున్న వార్తలు వేగంగా ప్రజలకు చేరుతున్నాయి. తద్వారా సామాజిక సామరస్యం, సామాన్యుల ఆలోచనలు, అక్షరాస్యత, లింగ వివక్ష రూపుమాపడం, శాంతి వంటి అంశాల్లో రాజీ పడకుండా ముందుకుసాగే అవకాశం మాధ్యమాల వలననే కలుగుతుంది.

7) విపత్కర పరిస్థితుల్లో ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తొలగించడంలో మాధ్యమాలు గణనీయంగా కృషి చేస్తున్నాయి. సంక్లిష్టమైన అంశాలపై అవగాహన కలిగేలా విశ్లేషణలు చేస్తూ, మనుషుల్లో ధైర్యాన్ని నింపేవి ప్రసార మాధ్యమాలే.

8) మాధ్యమాలు సమాచారంతో పాటు వినోదాన్ని అందించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తారు.

9) క్రీడల వంటి లైవ్ ఈవెంటులను చూపిస్తూ ఆనందాన్ని కలిగిస్తాయి.

10) సినిమాలు, సంగీతం, పాటలు మొదలైన వాని ద్వారా శ్రోతలకు, పాఠకులకు, ప్రేక్షకులకు ఆనందం కలిగిస్తాయి.

11) వ్యాపారం, వ్యవసాయం తదితర అంశాలలో నైపుణ్యం కలగడానికి అంశాలను ప్రసారం చేస్తూ ఆయా అంశాల్లో అభివృద్ధి కలుగజేస్తాయి.

12) రచయితలను, విమర్శకులను, కళాకారులను ప్రోత్సహిస్తాయి.

ఈ విధంగా మాధ్యమాలు మానవుల సర్వతోముఖాభివృద్ధికి సహాయ పడుతూ, ఎందరికో జీవనోపాధి కల్పిస్తూ, దినదిన ప్రవర్ధమానమవుతున్నది.

# తెలుగు ప్రాజెక్ట్ వర్క్

విద్యార్థి పేరు :- వై. లక్ష్మీపతి

సబ్జెక్ట్ :- తెలుగు

మెంటర్ పేరు :- Y.L.B. Madam

సెమ్ / గ్రూప్ :- IInd sem / C.B.Z group

రోల్ నెం-45 :- 2122003049057

# ఓల్గా (పోపూరి లలిత కుమారి)



జననం :- నవంబర్ 27, 1950 గుంటూరు.

నివాస ప్రాంతం :- హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ ఇండియా

తల్లిదండ్రులు :- వెలకట సుబ్బారావు, వెలకట సుబ్బమ్మ

వృత్తి :- అధ్యాపకురాలు, రచయిత్రి, సంఘసేవిక

మతం :- హిందూ

కలం పేరు :- ఓల్గా

Subhodaya



ఓల్గా 1950 నవంబర్ 27 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో జన్మించారు. ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం.ఎ చేసి తర్వాత తెనాలిలోని వి.ఎస్.ఆర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేశారు. ఓల్గా కథలు మాత్రమే కాకుండా నవలలు కూడా రాశారు.

ఆమె అసలు పేరు పోపూరి లలిత కుమారి.

ఆమె ప్రముఖ తెలుగు రచయిత్రి. ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ సాహిత్యపురంగపు చర్చలో స్త్రీవాద దృక్పథాన్ని ప్రవేశపెట్టిన రచయితగా ఆమెను గుర్తిస్తారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఓల్గా.

Subhodaya

తనను తాను తెలుగులో గుర్తించే అక్షరాలు వ్రాసిన క్రమానుగతంగా ప్రారంభమైన అస్తిత్వ రచనా ధోరణులలో భాగంగా కూడా భావించింది.

చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల వల్ల ప్రభావితమైన స్త్రీ చైతన్యాన్ని అంశంగా రచనలు చేసి తనకై ఒక ప్రత్యేకత స్థానము సంపాదించింది. పత్రికలలో సాహిత్యాలలో, అనువాదములలో మహిళా కూటములపై వివాదాస్పద చర్చలు గావించింది. చలన చిత్ర రంగములో కూడా కిరణ్ సంస్థకు కథా రచయితగా పనిచేసి మూడు చిత్రాలకు నంది పురస్కారాలు పొందింది.

అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఢిల్లీ వ్రాసిన 12 రచనలను. ఆమె కథల ఆంగ్లానువాదములను తమిళ సంగ్రహాలయంలో చేర్చారు. వీరి యొక్క కథలను అజేయమైన ఆంగ్లం కన్నడంలోకి అనువదించారు.

ముగింపు